... జగములందున
నాకమునన్ విమల రామ । నామము చేతం
జేరి జపించి ఘనదుష్కర
ఘోర మహాఘంబు లేమ । కోరి వెదకినన్॥

శ్రీ సీతా రామాంజనేయం.

సీ॥ శ్రీమహారాజ సభల

ప్రావీణ్యమ్మునను

చిన్నపాటనె గెలిచి | చెన్నార ముఖులను

మెచ్చనీక సల్పుమా | మెచ్చినాడ |

యిల బెద్ద రెడ్డి | తు, లంతా కొట్టయ్య |

నేర్మి గౌరవమున | నడిపినాడ |

తెలుగు కావ్యము లంచు | వెలగు లక్షణముల |

సంప్ర మెయి నొక్కటి | నేర్చినాడ ||

తే॥ గీ॥ యిల మహాధ్యాయ శాస్త్రమె | యలరినాడ |

మృగ నాలుగుల వెంటలం | బోలినాడ |

అఖిల జనములు గొలియాడ | నలరినాడ |

చెలగి శ్రీరామ శతకము | చెప్పినాడ ||

ఆత్మకూరు, 20-12-9

ఇట్లు విన్నవించు, బుధజన విధేయుడు,

పట్టం సావిత్రిరాం.



శ్రీ రామ శతకము

క॥ శ్రీ రామ సుగుణ ధామా
సారస భవ వినుతనామ | సంగర భీమా
నీరజ నయన శ్యామా
నారియశో వ్యాప్తియు | జానకి రామా॥ 1

క॥ శ్రీ రామ రామ యని యిం
పారంగ నీ నామ మోగాను | బట్టెన ప్రీతిన్
నేరము తెంచక బ్రోవుము
ధారుణిలో వేగ నన్ను | దశరథ రామా॥ 2

క॥ నారద తుంబుర శౌనక
పారాశర శుక వశిష్ఠ ప్రముఖులు గనంగా
నేరని నీ మహిమను నే
వారక నుతియింప నెంత | వాడను రామా॥ 3

క॥ రామా నీ మృదు నామము
వేమారును బలికిబోవు | విశ్వము లోనన్
ధీమంతుడయ్యె మును నీ
నామోపాసకుల కేది | నరకము రామా॥ 4

క॥ కరివరుని యంబరీషుని
కరువలి సుతు గుహుని విదురు। గాచిన క్రియనీ
ధర నన్నుఁ బ్రోవు రఘుకుల
వర నిను గొనియాడ నెంత। వాఁడను రామా॥5

క॥ ఆతురతముగ నే నిపుడొక
శతకము రచియించి ముదిని। సంతసముల రక్ష
కృతి మీకు నివ్వ బూనితి
సతతము నను బ్రోవంగదవె। జానకి రామా॥6

క॥ కందము కవిజన హృద్యమ
నందంబని యందు బుధులు। నవ నీస్థలిలో
కందముల గూర్చి శతకము
బొందించెద నీదు పేర। బుధనుత రామా 7

క॥ నేరిచి పొగడిన వారిని
నేరక కొనియాడువారి। నేక విధముగా
ధారుణిలో బ్రోచెదవట
నేరని నాదైన కవిత। నేలుము రామా॥ 8

క॥ అంజని తనయుని నెమ్మది
రంజిల్లఁగ గోర్కెలొసగి। రక్షించవె యో
కంజదళాక్షా నీపద
మంజులదాస్యమున నన్ను మనుపవె రామా॥9

క॥ [illegible]
[illegible] ముక్తి ప్రదుఁడు విష్ణువు [illegible] । మహిలో నెప్పుడున్
[illegible] డన
[illegible] । దశరథ [illegible]॥ 10

క॥ పాలింప [illegible] నిజము
పాలుసు విశ్వనాథు నేడు । హరి కే జెల్లున్
నా [illegible] జయముచు
జాలిగ వెలిచే యుహింస । సౌమ్యము రామా॥ 11

క॥ కులమునకు [illegible]
కలుగును సజ్జనులకు [illegible]చు । కలుగరు ధరలో
మొగిని చెట్టున కొమ్మ
కలుగును గనఁ మేలి గొనుకు । కాములు రామా॥ 12

క॥ నెలవాని చెలిమి సమ్మతి
పంగొకలలోడ మైత్రి । పాటిల్లుటయున్
పాము న నిన్నక తెల్లను
నెలియక యొనరింప । నీకు చెప్పుదు రామా॥ 13

క॥ మదపశుల పొందు గోరుట
మదిరా పానంబు జేయ । మది నెంచుటయున్
అధముల స్నేహము గోరుట
పృథివీస్థలి పాపమంత్రము । పెద్దలు రామా॥ 14

క॥ బంగారు సందు జెలువగు
  యంగనలందునను బ్రీతి । నారయ ధరను
పొంగుచు నుంటను జనులకు
  మంగళ తర రూపసీను మహిమయె రామా॥ 15

క॥ సత్యంబె సర్వజనులకు
  నిత్యసుఖంబులను నిచ్చు । నెలమి దలిర్పన్
సత్యమున ధర్మమూనుచు
  నిత్య యశంబులను గాంచి । నెగడదె రామా॥ 16

క॥ దేవళము లేని యూరును
  పావనమగు జలము నిండి । వాలని యేరున్
భూవరుడు లేని దేశము
  భావింపగ రుద్రభూమి । పగిదియె రామా॥ 17

క॥ దురితాత్ములొసగు ధర్మము
  సరివిని దనలేమి బాప । జాలదు పుడమిన్
పరిగేరినట్టి ధాన్యము
  కరివురు దను నొవ్వకుండ । గాచునె రామా॥ 18

క॥ పన్నగ నీచుల క్రియ సం
  పన్నులకడ జేరవెఱచు । పాలసుడెప్పుడున్
జొన్నలను మెచ్చు కుక్కుట
  మెన్నడు రత్నంబు జూడ । నెంచునె రామా॥ 19

క॥ పెక్కుఱు నేర్పరులు ఘుడమూ
దక్కఱయు క్రిందుగ వసింప । దగనల్పుఁడుసాం
పెక్కున గద్దియానెక్కుట
చక్కని సింగంబు కోఁతి సామ్యము రామా॥ 20

క॥ సన్నుతిఁబడయని కొమరుని
గన్నంతనె తండ్రికన్న । ఘనతయు జెలఁచుఁ
దన్నుని పీడించి సిక్షువు
కన్న మొకటి తీఁగజెడదె । యుర్విని రామా॥ 21

క॥ క్షీరము గలయు జలములు
నారయఁగా క్షీరమట్టు । యగపడు రుచిదా
నేరము జేయు నటువలె
నారెకు దుర్జనుల మైత్రి । క్ష్మావర రామా॥ 22

క॥ ఆలికి వెఱచెడు వాఁడును
మాలనితో కరము మైత్రి । మరగిన వాఁడుఁ
గాలము లాచెడు వాఁడును
పాటసుఁడు కభువిని నిందఁ । పాలగు రామా॥ 23

క॥ నేరము గరయు చుండెడు
క్రూరుని దరిజేరి వాని । గొలుచుట లెల్లన్
ఘోరాహి పడగ క్రిందను
జేరిన బేకంబు పగిది । శ్రీ రఘురామా॥ 24

క॥ చలమూని నాలితోడను
కలహించుచు నుండునట్టి । కఠినుల యుండ్లన్
కలిసిచెలి నిలువనంచును
బలుకరె శృతులందు ఘనులు । పార్థివ రామా॥ 25

క॥ పల్లవ పాణుల కెప్పుడును
యుల్లంబు నొసంగరాదు । యుర్విస్థలిలో
మొల్లముగ కీర్తి వెలయును
సల్లలిత గుణాభిరామ । జానకి రామా॥ 26

క॥ గడచిన కార్యమునకు మది
గడుకొని చింతింప మరల । గలుగునె ఫలముల్
వడిచెడి నిలచిన నీటికి
వడికట్టను వేయ ఫలము । పావన రామా॥ 27

క॥ మండలపతితో నిరతము
గొండెంబులు పలుకునట్టి । కూళలు పిదపన్
దండధరు భటులచేతను
కండలుగాగోయబడరె । క్ష్మావర రామా॥ 28

క॥ లోకుల సంపదగని పలు
గాకులు నోర్వంగలేరు । క్ష్మాతలిలోనన్
కోకిల స్వరమునకోర్వని
కాకుల పోలికను భువిని । క్ష్మావర రామా॥ 29

క॥ పరపురుషు బొందఁగోరదు
తరుణీమణి విడనాడనట్టి । ధవునకు నిలలో
పురుషుఁడు ధనమును నిలుపఁడు
సరసిజ భవ వినుతనామ । జానకిరామా॥ 30

క॥ ఉసురుసుర శాలియు నొకతెతి
పరుసంబులు పలుక । నవియు పరమ హీనముగా
ధరపై చలువను మేఘుఁడు
కురిసిన వడగండ్లు గరుగ । కుండునె రామా॥ 31

క॥ నిక్కము గానని మూర్ఖుని
నెక్కుడు పదమందునిలుప । నీచుఁడు మెచ్చుఁగ
చొక్కపు బంగరు గద్దియఁ
కుక్కను నెక్కింప నిలువ । గోరునె రామా॥ 32

క॥ సిరి చెడిన యట్టి వేళను
యురు సుగుణులైన నరఁజూడ । నొల్లరు మనుజుల్
మురువు చెడి వాడ బారిన
విరులను మది మెచ్చునట్టి । విధమున రామా॥ 33

క॥ పరసతుల పొందుగోరిన
పురుషులు ఘనులైన నింద । బొందుదు రిలలో
సరసిజ వైరి కృశింపడె
గురుసతి కూటమున మిత్ర । కులవర రామా॥ 34

క॥ సరస గుణంబుల నొప్పెడి
వరసుతు గాకనుచున్న జనని । వాంఛలు దీర్చెన్
సురపురిచుండిన సుధనె
చ్చెరగను మను తల్లికడకు । జేర్చెను రామా॥ 35

క॥ పాలుపని రీతి పలుకం
జాలను సజ్జనుడు పదరి । సత్యము వె కుర్
జాలి కాంశ్యంపు మ్రోతది
మేలిమి బంగారుకున్న । మేదిని రామా॥ 36

క॥ అంగనల దరికి జేరిన
భంగంబులు కొంచుపెట్టి । బలయతులకు జి
త్తాంగికడం కేరి మును నా
రంగధరుడు బడెమకరము । రట్టును రామా ॥37

క॥ కొంచెపు జాతియెగానీ
లంచములను బ్రతుకుచుండు । రండయెగానీ
కాంచన ముండిన కులముల
నెంచక బ్రజ గౌరవింత్రు । యినకుల రామా॥ 38

క॥ నోటికొలందని దబ్బర
మాటలు వచియించు నీచ । మనుజుల మెత్తుర్
పాటిగ నిజము వచించెడి
వోటున ప్రజ నిల్వరేను । చోద్యము రామా॥ 39

కం॥ కలకాల మొక్కరీతిని
కలిమియు లేమియును నిలవు । కాశ్యపి లోనఁ
జలరాశి పూర్ణ కాంతుఁడు
నెఱకొని తఱిగాక సతము । నిలుచునె రామా॥ 40

కం॥ పామరుని చెలిమి జేసిన
ధీమంతులకు నైన కీడు । ధృవముగఁ గలుగుఁ
యుగాముహించి మనుకూడిన
వేయుక దినుసగ్ని సుత్తి । వేటులు రామా॥ 41

కం॥ ఎంచఁగ ఘనునికొసంగిన
కొంచెపు ఫలమైన దనకు । గొప్పవహించుఁ
మించి కుచేలుని యటుకులు
నించుక గొని హరియు సిరుల । నీయఁడె రామా॥ 42

కం॥ భూతలమున యధిపుఁడు కడు
నీతిపరుండైన భటులు । నేర్పులు గామిఁ
జేతలు నెఱవేయును మును
కోఁతులచే పనుల నెల్ల । కూర్పవె రామా॥ 43

కం॥ బలశాలి యంచు నొల్లని
చెలువాల సురతంబు గోర । చేటు ఘటిల్లుఁ
యల ద్రౌపతి రతిగోరిన
తులువను భీముండు వట్టి । త్రుపడె రామా॥ 44

క॥ నేరుపరికైన చెంగట
గూరిమి నపకారి లేక । కూడవు శుభముల్
దారమునకు పసిడికిని వెలి
గారము గూర్చకను యతుక । గలదే రామా 45

క॥ మేలి సుగంధ్యాది వస్తున
మాలిన్యం డెఱుగ గలడె । మాన్యుడు గాకన్
జాలు వ నూలిల రుచిగన
నాలుక మఱి తెద్దు రయ । నలవియె రామా ॥46

క॥ పుడమిని నీమంచి గుణముల
జెడ జూచునుగాని జక్క । జేయడు ధరలో
జెడదనుచు జీడ పురుగని
పుడసెను జలమిడు నెవరుల మొదటను రామా ॥47

క॥ పలువ మెయనున్న నటనే
నిలుచును దుర్జనుడు సరసు । నెడనిల్వడు దా
మలినపు కురుపున నీగలు
నిలచిన గతి సుమములందు । నిలచునె రామా 43

క॥ కాసక దుష్టుని నమ్మక
చేనాతని చేరకరము । చేటు ఘటిల్లున్
బోనని తెలియక యజకై
బూనిక జనికొక్కె చిక్కు । బొందదె రామా 49

క॥ అప్పున శేషము నీకిన్
 దప్పిన దుర్జనుని ద్రోలి । ధనమును మేలున్
ముప్పున ద్రోయపుటాలును
 దప్పక తెచ్చినాను నెట్టి । ధన్యుని రామా॥ 50

క॥ నెల నీటి తియ్యటి నదులను
 తొంటివేసంగి పోలిసిని నిజము । వేములతీపున్
కలలో దొరికిన అర్కములు
 కలువపురిలో జెప్పెడగునే । పార్థివ రామా॥ 71

క॥ తలిదండ్రులు బోషించని [ముల్
 తులువలు పది మంది గలుగ । దొరకునె శుభ
బోలుపగు సస్యంబులలో
 బలు మొలచిన కాపు ఫలము బొందునె రామా ?

క॥ శిలయందు దాత చెంగట
 ఖలుడుండిన వెళ్లనీడు । కడతేరదుగా
పెలిమ్రాని చుట్టు నలిమిన
 బలుగచ్చ విధంబుగాక । పార్థివ రామా 93

క॥ వరగుణ శీలుండైనను
 పొరుగింట్ల చెరించ నింద । బొందునట దు
రవనాధ్యక్షుండైనను పర
 పురుషుని సంగతిని నింద । బొరయు ఘా॥ 94

క॥ పాలసుని కెఱుక పడునే
 పాలన జేసినను సుజన । వర్తన మిలలో
 బాలిక చెలియును యౌవ్వన
 నీలాలక గాక సురత । నిపుణత రామా॥ 55

క॥ నిరతము పర పురుషుల రతి
 మరగియు జెరలాడునట్టి । మగువల తనువుల్
 హరిభటులు ఖడ్గ ధారల
 దఱుగుదురను శ్రుతుల వాక్కు । దప్పునె రామా॥ 56

క॥ విరిబోడ్ల యవ్వనంబును
 విరులను వడగండ్లు మెఱుఁగు । విశ్వములోనఁ
 పరికింప నొక్క రూపని
 వరపండితులెల్ల నొక్క । పలుకరె రామా॥ 57

చిక్కని వేళ నరుని వే
 రొక్కరు చేపట్టకున్న । నుర్విస్థలి బెం
 పెక్కుసు సమసెను దీపము
 చక్కం బెట్టకయె వెలుఁగ । జాలునె రామా॥ 58

హితము సేయ నెడ దు
 ష్కరమైనను చేయబూను । ప్రాజ్ఞుఁడు ధరలో
 శరఁపు రాలవరషము
 సిన హరికొండ నెత్తె । గొమగని రామా॥ 59

క॥ సహవంగ రాని వేళను
నడపక ఘనుడైన భీమ । మొత్తిన దప్పా
కను బంధుతులకు కుంతీ
కొడుకుల బిడ్డాన్నములను । గుడువరె రామా॥ 30

క॥ నేరక సుజనుని గుణములు
దూరిన మానవుండు మిగుల । దుఃఖితుడగు నా
నారద లోచను గృష్ణుని
దూరిన శిశుపాలురీతి । దోర్బల రామా॥ 31

క॥ చక్కని గుణవంతుండు కను
చిక్కులు బడి యుండిన మేలు । చేయు నొరులకున్
మిక్కిలి రాగిలి గంధపు
చెక్కది యొసలను రమించు । జేయుచె రామా॥ 32

క॥ చల్లని ప్రభుండొకుండడక
జిల్లరవానున్న యశము । జేరదు సభకున్
చెల్లునె చుక్కల నెలజా
బిల్లియు లేకున్న రాత్రి । పెంపుగ రా॥

క॥ కడు ముసలిక్కై నగానీ
జమకైనను రోగికైన । చపలునకైనన్
జడునకైనను ధరలో
పడుతులుగన మనసు చెదరు । పార్థి

క॥ పుడమిని పలు కష్టంబులు
బడనైనను కరము నింద । పాలైనను దా
జెడనైన గాని మనుజుఁడు
విడిముడిపై నాసవిడఁడు । ప్రియమున రామా॥65

క॥ కాసే ప్రజ కాధారము
కాసే బలమును యశంబు । కాసే సుఖముఁ
గాసే గౌరవ నీయము
కాసులు లేకున్న ఘనత । గలుగునె రామా॥ 66

క॥ కలిమియె సుఖముల కెల్లను
బలిమియె రిపులం జయింప । బలుయౌవ్వనపుం
జెలువమె రతులకు దెప్పను
జలములె పైరులను బ్రోవ । జానకి రామా॥ 67

బోనమె యాకలిని బ్రోవను
దానమె మనుజన్మమందు । దను రక్షింపఁ
గానమె చెవులకు పండువు
మానమె చెవులకు నీతి । మార్గము రామా॥ 68

యమె జీవికి వాసము
ధ్యాయమె జనులాచరించు । పనులనుదీర్పఁ
షుమె లోకము మనుపను
జ్ఞుమె సభ మెప్పుటకును । యనువగు రామా॥69

క॥ ధర్మమె ప్రభులకు సౌభాగ్యత
నిర్మల చిత్తంబె సతికి । ఝంపు ఘటించున్
మర్మమె పలుకుల కనువగు
కర్మమె సుఖదుఃఖమ్ములకు । గనుపుము రామా॥ 70

క॥ లోకుల నిందించెడి పలు
గాకులు పెక్కెండ్రకైన । గొంతురె యశముల్
కాకులు బ్రతుకవె యబ్దా
నీకంబులు ప్రబలురోయ । నీనకుల రామా॥ 71

క॥ పండితుడను వదరడీ భూ
మండలమున చెనటివలుకు । మాటల కెనగా
నిండిన పసంటి వెలితి నీ
ఖ్యండిన కడపటులేదొనక । దుర్వ్యని రామా॥ 72

క॥ పడపుచెలి కొడుకు నల్లుడు
పుడమీపతి యౌదకుండు । మొదలగు వారల్
అడుగుదురు కలిమి లేమని
నెడదలంపక కోరికలను । యేపున రామా॥ 73

క॥ పండి ఒలాక్ష్యని తోడను
గొండోక నల్లుంను పోర । మోక్షపుడమిర్
గండిన ముకమున సొకొక
కొండను శ్రీగాన్నరీతి । గుణనిధి రామా॥ 74

క॥ మానము జనులకుగల మ
ర్యాదను వెలయించు మిగుల । యాపద వచ్చు
ఆదియుగంబున నిలుడను
మేదిని పతిబడెడు వెతలు । మృగహర రామా॥ 75

క॥ పరకాంత లెందరైనను
వరకాంతకు సాటియగునె । వసుధాస్థలిలో
పరవిద్య లెన్ని నేర్చిన
గురుతగు కులవిద్య కెనయె । గుణనిధి రామా॥ 76

క॥ పరకాంత పరుల ధనము
గురుతరమగు సర్పవిషము । గ్రహరుని చెలిమిన్
పరికింప నొక్క రూపని
వర పండితులెల్ల నొక్కి । పలుకరె రామా॥ 77

క॥ టక్కరలాడెడి నోరును
మిక్కిలి దురువర్తనమున । మెలగెడి యుగమున్
భక్కగ పోరని బారును
నిక్కముగా చెడక నిలువ । నేర్చునె రామా॥ 78

క॥ జేరంగ జనదు నీచుల
బారంగా జనదు పోర । పార్థివు నిడి తా
దూరంగ జనదు పెద్దల
మీరి జనదు గురునిమాట । మేదిని రామా 79

క॥ తప్పవలదు యిచ్చెదనని
చెప్పవలదు కపట సాక్షి । చేరక దీనిన్
ఒప్పవలదు యన్యులతో
నెప్పుడు పగవలదటండ్రు । నృపవర రామా॥ 80

క॥ ఒకనికి నమ్మిక జెప్పుచు
రొకనికి జనువిచ్చి పిదప । నొక్కనిజేర్చన్
ఒకనిని గవయఁదలంచును
సభయుకు నిజనాథుడెవఁడొ । క్ష్మావర రామా॥ 81

క॥ కొమ్మల కందము కొప్పును
నిమ్మహి భూసురులు దినుట । కింపగు పప్పున్
సొమ్ములె చెవులకు మెప్పును
నమ్మిన ప్రజమనుచుటొప్పు । నరహరి రామా॥ 82

క॥ పంటకు నందని చేలును
కొంటెలునగు జనచయంబు । గూడిన ప్రోలున్
గంటుగొను నాలు పరసతి
నంటఁగ గను కేలుపలుక । నర్హమె రామా॥ 83

క॥ నృపునకు ధర్మము శౌర్యము
తపసికి శాంతంబు మిగుల । ధర్మము ధరలో
కృప యెల్లరకును ధర్మము
చపలాక్షికి ధర్మమధిపు । సేవమె రామా॥ 84

క॥ క్రోధము సంపదఁ జెఱచును
క్రోధంబది ఘనతఁ జెఱచు । కులమును జెఱచున్
క్రోధమున దుఃఖమొదవును
క్రోధము తగదెవ్వరికిని । గురుబల రామా॥ 85

క॥ శాంతంబు యశము నిచ్చును
శాంతము గౌరవము ధనము । సంపద లిచ్చున్
శాంతమె మోక్షము నొసంగును
శాంతమె సకలోపకారి । క్ష్మావర రామా॥ 86

క॥ పంకు సుజ్ఞానంబును
అంధునకును దర్పణంబు । నవనీస్థలిలో
గొందుల దాగుచునుండు ది
వాంధమునకు వెలుతురేల । వరగుణ రామా॥ 87

క॥ తులువకు నిర్మలజ్ఞానము
దెలుపక వశవకానెయెట్టి । ధీరునికైనన్
పలుగాళ్ల దున్ని చల్లిన
మొలచునె బీజములు చవిటి । భూమిని రామా॥ 38

క॥ కానము కూరకు చవిఘన
హారంబే చెలువమెడకు । నందము స్వకణ్ఠా
చారమె తనులకు యోగ్యత
నీనంబే సస్యచయము । నేలగ రామా॥ ౮౯

క॥ శబరికి మోక్ష మొసంగితి
వబలగ జేసితివి శాంతి । నిరుదినమును నా
ప్రభు వవని నిన్ను గొల్చెద
విభ రాజసు పోషకరుణ । నేలవె రామా॥ 90

క। మాయామృగమై మిమ్ముల
డాయం జనుదెంచినట్టి । దనుజున్ మాయో
పాయుని నిలప్పైఁ బాణంగ
నేయవె దుర్నీతుండనుచు । నెఱిఁగియు రామా॥91

క॥ అన్నకు వెఱచియు ధర నా
పన్నుండై నిన్ను వేడ । భానుతనూజున్
మన్నన జేసియు వాలిన్
చెన్నగ నొక బాణమునను । చెండవె రామా॥ 92

క॥ పగవాని తోడబుట్టువు
వగ జెందుచు నిన్ను జేర । వచ్చిన వెస నా
బెగడెల్ల మాన్పి ప్రోచితె
జగతీ భరహరణ కరుణ । జానకి రామా॥ 93

క॥ కోతులకు దరమె జలధిన్
సేతువు నెలకొల్పి లంక । జేరియు యట దు
ర్జాతుల దునుమాడుటకును
సీతాధిప నీదు కరుణ । చెంపక రామా॥ 94

క॥ జనకుని యానతి బూనియు
　　యనుజునితోఁ దరుణితోడ । నటవికి జనియున్
మునినివహంబులఁ బ్రోవఁగ
　　దునుమాడవె ఖలులనెల్ల । దోర్బల రామా॥ 95

క॥ ఉజతర గుణులగు సంయమి
　　వరులను వాదించునట్టి । పాతకులగు యూ
ఖరదూషణులను యని లో
　　బరిమార్చవె యస్త్రరాజి । పార్థివ రామా॥ 96

క॥ పాతకము లెన్నియైనను
　　భూతలమున నీదు పాద । పూజను జనవే
ఱాతిని నాతిగఁ జేయదె
　　సీతాధిప నీపదంబు । చిత్రము రామా॥ 97

క॥ నీరధి దాటుట లంకకు
　　జేరుట దేవారి వనిని । సీతాసాధ్విన్
నారసి వచ్చుట నీకృప
　　జేరక పావనికిచేయ। ఁజెల్లునె రామా॥ 98

క॥ నీతిపరుఁడాత్మ ధృతిచెడి
　　భూతలమున చెడ్డపనికి । బూనఁడు యడవిన్
మేతకు డస్సిన సింగము
　　బ్రీతిని బులు మేయఁజనునె । ప్రియకర రామా॥ 99

క॥ పుడమి చెలి యిడుము బాపఁగ
కడుకొని యెడను పంక్తిరథుని । గరితకు మరు వా
క్కొడుకవయి చెనటి దైత్యుల
బడఁగూల్చితి మును ఁబ్రోచి । పార్థివ రామా॥100

క॥ నిరతము నీ నామంబునే
స్మరియించిన భక్తులకును । క్ష్మాతలిలోనఁ
వెఱపింత యొసఁగల దే
పరికింపఁగ పుడమియందు । పార్థివ రామా॥ 101

క॥ సురవినుత నిన్ను వేఁడిన
కరిదీనాలాపములను । కరుణించియు నీ
వరమరయ లేకఁ బ్రోవవె
పరరఘుకుల దీపమాని । వందిత రామా॥ 102

క॥ హరునకు విభీషణునకును
గిరిజాతకు విదురునకును । కృష్ణకు ధరలో
స్మరియింపరాని నీదగు
వరనామము బలుక నెంత । వాఁడను రామా॥103

క॥ రామా శంకరు సతినుత
నామా రణరంగభీమ । నృపకుల లామా
యీమహి నను రక్షించుము
సామీరికృత ప్రణామ । జానకి రామా॥ 104

క॥ రామా రవికులసాగర
సోమా సుగుణాభిరామ । శుభకర నాకా
నీమాయ నరయుటకు యీ
భూమిని యెవ్వరైనఁగలరె । బుధనుత రామా॥ 105

క॥ శరణని వేడితి కౌస్తుభ
భరణా నేఁజేయునట్టి । పాపములెల్లన్
హరియింపఁజేసి నీస
త్కరుణను మన్నించగదవె । తెమ్మవర రామా॥ 106

క॥ నమ్మితినీ మృదుపదములు
నమ్మితి నీసేవపేయు । నఘములనెల్లన్
ఒమ్మియు ననుబ్రోవుము శ్రీ
ఘ్రమ్మున నామొఱనువినియు । తెమ్మవర రామా॥ 107

క॥ ధరపట్టము వంశమునన్
దరువుగ రామయకు మంగ । మాంబ యువతికిన్
మురువారు చిన్నికొమరుడ
నరశింహుండంద్రుడనన్ను । నగధర రామా॥ 108

సంపూర్ణము.

మల్లేశ్వర శతకము

13219